- ఫ్రాన్స్ కొత్త ప్రధానిగా ఫ్రాంకోయిస్ బేరో
- ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు ప్రత్యేక కార్డులు
- ఉపాధి వేతనం ఇంతేనా: పార్లమెంటరీ కమిటీ
- క్రీమ్ లాంటి వ్యాక్సిన్!.. శాస్త్రవేత్తల అభివృద్ధి
- జడ్జిలు సోషల్ మీడియాను వాడొద్దు: సుప్రీం

......లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


శనివారం SATURDAY 14.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 189 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


శనివారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 5-44. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి సాయంత్రం 4-59 వరకు. నక్షత్రం: రోహిణి తెల్లవారుజామున 3-55 వరకు. వర్జ్యం: రాత్రి 8-33 నుంచి రాత్రి 10-47 వరకు. రాహుకాలం: ఉదయం 9-24 నుంచి ఉదయం 10-47 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-38 నుంచి ఉదయం 8-07 వరకు. అమృతకాలం: రాత్రి 12-57 నుంచి రాత్రి 2-25 వరకు.



శుక్రవారం లగచర్ల గేటు వద్ద రోడ్డు మీద బైఠాయించి నిరసన తెలుపుతున్న బాధిత రైతు కుటుంబాలు

## మాతో ఆడుకోవద్దు

- అరెస్టు చేసిన మా వాళ్లను వెంటనే ఇడిసిపెట్టుండ్రి
- ముఖ్యమంత్రి మనసు ఎందుకు కరుగుతలేదో?
- నిద్రాహారాలు మాని మేం రోజులు గడుపుతున్నం
- ఊర్లో మగపురుగు అనేదే లేకుండా పోయింది
- తల్లడిల్లుతున్న హీర్యానాయక్ తల్లి, కుటుంబం
- లగచర్ల గేట్ రోడ్డుపై బాధిత కుటుంబాల ధర్నా
- రైతుల్ని విడుదల చేయాలంటున్న ప్రజాసంఘాలు

› 12

# సర్కార్ స్కెచ్.. బూమరాంగ్!

డామిట్..! కథ అడ్డం తిరిగింది!!

**'పన్ను ఎగవేత'పై ప్రభుత్వం బొక్కబోర్లా**

- మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్‌ను ఇరికిద్దామనుకొని తన మెడకు తానే ఉచ్చు బిగించుకున్న రేవంత్ సర్కార్
- సీఐడీ ఎఫ్ఐఆర్ కాపీని కేంద్రానికి పంపిన ఓ అధికారి
- దాన్ని 'కాగ్'కు ఫార్వర్డ్ చేసిన పీఎం కార్యాలయం
- వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ జీఎస్టీ అధికారులు
- జీఎస్టీ ఎగవేతలు, ఐటీసీ దుర్వినియోగంపై ఆరా
- ఎలాంటి ఆధారాలూ లేవన్న జాయింట్ కమిషనర్
- కమిషనర్ నివేదిక ఆధారంగా ఫిర్యాదు చేసినట్టు వెల్లడి
- అయినా రాష్ట్ర ప్రభుత్వాన్ని వదలని కేంద్ర ప్రభుత్వం
- సీబీఐతో సమగ్ర దర్యాప్తు జరిపించే దిశగా అడుగులు?
- తలపట్టుకున్న రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అధికారులు

గత ప్రభుత్వంపై ఏదో ఒక వంకతో అరోపణలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్‌పై జీఎస్టీ పన్ను ఎగవేతలకు సంబంధించి కాంగ్రెస్ సర్కార్ నమోదు చేసిన కేసులో.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మెడకే ఉచ్చు బిగుస్తున్నది. ఆరోపించినట్టు రూ.1400 కోట్ల పన్ను ఎగవేసినవారి వివరాలివ్వాలంటూ సెంట్రల్ జీఎస్టీ ఒత్తిడి పెంచుతున్నది.

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): గత ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌ను ఇరికించాలన్న అత్యుత్సాహంతో రేవంత్‌రెడ్డి సర్కారు వేసిన ఎత్తు బెడిసికొట్టింది. చివరికి అది రాష్ట్ర ప్రభుత్వం మెడకే గట్టిగా చుట్టుకున్నది. వివరాలలోకి వెళ్తే.. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్, రాష్ట్ర జీఎస్టీ అదనపు కమిషనర్ కాశీవిశ్వేశ్వరరావు, జాయింట్ కమిషనర్ శివరాం ప్రసాద్, హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్‌బాబు కలిసి కొన్ని సంస్థలతో కుమ్మక్కయ్యారని, పన్ను ఎగవేతలను ప్రోత్సహించారని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వచ్చిందని ఈ ఏడాది జూలైలో అప్పటి వాణిజ్య పన్నుల కమిషనర్ టీకే శ్రీదేవి ఓ నివేదికను తయారు చేశారు. దాని ఆధారంగా జాయింట్ కమిషనర్ రవి హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్రానికి చెందిన కొన్ని సంస్థలు రూ1,400 కోట్ల జీఎస్టీ ఎగవేతకు పాల్పడ్డాయని, ఉద్దేశపూర్వకంగా 75 మంది పన్ను చెల్లింపుదార్ల వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించకుడా చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో వెంటనే సీఐడీ రంగంలోకి దిగింది. ఆ నలుగురు అధికారులపై కేసు నమోదు చేసింది. దర్యాప్తు కంటే వేగంగా మీడియాకు లీకులు వదులుతూ హడావుడి చేసింది. ఇదే సమయంలో వాణిజ్య పన్నుల శాఖకే చెందిన మరో అధికారి పోలీసులకు అందిన ఫిర్యాదును, సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని రహస్యంగా ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో చోటు చేసుకున్న పరిణామాలను ఓ లేఖ ద్వారా పీఎంవో దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పీఎం



› 6వ పేజీలో

## జానారెడ్డి ఇంటికే మార్కింగ్!



- రోడ్డు విస్తరణ పనుల కోసం సర్కారు మార్కింగ్
- స్థలం ఇచ్చేదేలేదంటున్న మాజీ మంత్రి జానారెడ్డి
- ఎన్నో ప్రభుత్వాలను చూసిన.. కానీ, ఇదేంది?
- సీఎంతో మాట్లాడుతానంటూ అధికారులకు స్పష్టీకరణ
- భూసేకరణపై నటుడు బాలకృష్ణ కూడా అసంతృప్తి?
- కేబీఆర్ పార్క్ ఫ్లై ఓవర్ల నిర్మాణ పనులపై నీలినీడలు
- టెండర్ల దశలోనే వివాదాస్పదంగా మారిన ప్రాజెక్టు
- ప్రభుత్వ యంత్రాంగానికి సవాల్‌గా భూసేకరణ

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): 'నా ఇంటికే టెండర్ వేస్తారా..? సీఎంతో మాట్లాడతా.. ఎన్నో ప్రభుత్వాలను చూశా.. నా ఇంటి స్థలం ఇచ్చే ప్రసక్తే లేదు' అంటూ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తన ఇంటి వద్ద మార్కింగ్ చేసేందుకు వెళ్లిన అధికారులపై కస్సుబుస్సులాడినట్టు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఆయనతోపాటు నటుడు, ఏపీకి చెందిన టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని కేబీఆర్‌పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్‌సిటీ) ప్రాజెక్టు కింద రూ.1,090 కోట్లతో ఎనిమిది స్టీల్‌బ్రిడ్జిలు, ఆరు అండర్ పాస్‌ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసి, వారం రోజుల్లో టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అవసరమైన పిల్లర్లు వేయాల్సిన

› 6వ పేజీలో



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి శుక్రవారం ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి భారీ బందోబస్తు మధ్య వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ దవాఖానకు తీసుకువచ్చిన పోలీసులు

# బెయిలొచ్చినా జైల్లోనే!

## అల్లు అర్జున్ అరెస్ట్

- సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు కారకుడిగా కేసు.. పక్కా ప్లాన్‌తో అరెస్ట్
- అరెస్ట్‌కు ముందే రిమాండ్ రిపోర్ట్ సిద్ధం
- కచ్చితంగా జైలులో ఉంచాలనే ప్లాన్!
- 14 రోజుల రిమాండ్ విధిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు.. చంచల్‌గూడకు తరలింపు
- హైకోర్టులో మధ్యంతర బెయిల్ మంజూరు
- సమయం దాటడంతో జైలుకు అందని కాపీ

**మంజీరా బ్యారక్‌లో పుష్పరాజ్.. నేడు విడుదల**

**సర్కార్ డైవర్షన్ గేమ్‌లో భాగమే అరెస్ట్: కేటీఆర్**

హైదరాబాద్ సిటీబ్యూరో/చిక్కడ్‌పలి/బంజారాహిల్స్/బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): ఈ నెల 4న పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో ప్రముఖ సినీహీరో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. కాగా పక్కా ప్రణాళికతోనే ఆయన అరెస్ట్‌ను చకచకా చేసేశారని తెలుస్తున్నది. అరెస్ట్ చేసిన తర్వాత రిమాండ్ రిపోర్టు సిద్ధం చేయాల్సి ఉండగా,

› 2వ పేజీలో

## నాకే ఫాలోయింగ్ నేనే స్టార్!



- అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పనిచేస్తది
- సినిమా తీసిండు.. కోట్లు సంపాదించుకున్నడు..
- అయనేమైనా బార్డర్లో యుద్ధం గెలిచొచ్చిండా?
- ఉచిత బస్సుతో మెట్రో నష్టాల్లో ఉన్నదని చెప్పిన మెట్రో చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ మీదనే కేసు పెట్టినం
- ఓ ప్రాణం పోయినా.. అల్లు అర్జున్‌పై కేసు పెట్టొద్దా?
- అరెస్ట్‌పై నిరసన తెలిపినా జైల్లో పడేస్తం: రేవంత్
- మోహన్‌బాబు కేసు కోర్టు పరిధిలో ఉన్నదని వెల్లడి
- గ్యారెంటీల అమలుకు తొందరెందుకని వ్యాఖ్యలు

› 2








## నిమ్స్‌కు గురుకుల విద్యార్థిని

- తాండూరు ఫుడ్‌పాయిజన్ బాధితురాలికి తీవ్ర అస్వస్థత
- గుట్టుచప్పుడు కాకుండా తరలించిన అధికారులు

వికారాబాద్/ఖైరతాబాద్, డిసెంబర్ 13 : వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కాగా, వారిని హాస్టల్‌లోనే ఉంచి చికిత్స అందిస్తున్నారు. తీవ్ర కడుపునొప్పి, వాంతులతో బాధపడుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థిని లీలావతి ఆరోగ్య పరిస్థితి జఠిలంగా మారడంతో శుక్రవారం గుట్టుచప్పుడు కాకుండా బాలికను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించినట్టు తెలిసింది. ఘటనకు జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

## తప్పులో కాలేసిన ప్రియాంక



- హిమాచల్‌ప్రదేశ్‌లోని సొంత పార్టీ ప్రభుత్వంపైనే విమర్శలు
- లోక్‌సభలో ఎంపీగా మొదటి ప్రసంగంతోనే అభాసుపాలు

› 7




## 18 వేల మంది భారతీయులు వెనక్కి!

- డిపోర్టేషన్ జాబితా సిద్ధం చేసిన అమెరికా
- ట్రంప్ అధ్యక్షుడు కాగానే భారత్‌కు పంపించే అవకాశం

› 7


